క్లుప్తంగా

సబ్ స్టేషన్ ఎదుట రైతుల ధర్నా



ఊర్కొండ: మండలంలోని జాకినాల పల్లి సబ్‌స్టేషన్ ఎదుట గురువారం ఉర్కొండ పేట రైతులు ధర్నా చేపట్టారు. నెల రోజులుగా సమయపాలన లేకుండా విద్యుత్ సరఫరాలో కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. రాత్రివేళ దోమల బెడద అధికంగా ఉందని రోగాలబా రిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఏఈ రమణికి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఏఈ స్పందిస్తూ ఊర్కొం డ పరిసరాల ప్రాంతాల్లో విద్యుత్ ఓవర్‌లోడ్‌తో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుం దని వివించారు. అక్రమంగా విద్యుత్‌ను విని యోగిస్తున్నవారిపై చర్యలీ తీసుకుంటామని పేర్కొన్నారు.

రైతు సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

చారకొండ: రైతు సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని తిమ్మా యిపల్లి, మర్రిపల్లి గ్రామాల్లో రూ.20 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన, భూమి పూజ చేశారు. అంతకు ముందు మొక్కలను నాటి నీరు పోశారు. జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ జెడ్పీటీసీ వెంకట్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గుర్వయ్య గౌడ్, నాయకులు వెంకటయ్య యాదవ్, బాల్‌రాం గౌడ్, తదితరులు ఉన్నారు.

కూలీలకు అవగాహన

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుట, నీరు సరఫరా చేసేవిధానంపై గురు వారం ఏపీఓ చంద్రసిద్దార్థ కూలీలకు అవ గాహన కల్పించారు. అనంతరం యాదిరెడ్డిప ల్లిలో గుంతలను పరిశీలించారు. వన మహో త్సవాన్ని ముమ్మరం చేయాలని సూచించారు.

సిమెంట్ బస్తాలు అందజేత

కల్వకుర్తిరూరల్: మండలంలోని తర్నికల్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న దేవాల యానికి ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గురువారం 50 సంచుల సిమెంట్‌ను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్వాహకులు వెంకటేష్, గణేష్, సురేష్‌గౌడ్, దేవయ్య, లింగోజీ, రమేష్ పాల్గొన్నారు.

కేఎల్ఐ కాల్వకు సాగునీరు



పెద్దకొత్తపల్లి: గుడిపల్లి రిజర్వాయర్ నుంచి పెద్దకొత్తపల్లి మండలంలోని కేఎల్ఐ కాల్వలకు గురువారం సాగునీరు వదలడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 10 వేల ఎకరాలలో వరిసాగు అయ్యే అవకాశం ఉందని అధికారుల పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కోడేరు: మండలంలోని నర్సాయిపల్లికి చెందిన పెద్ద కిష్టయ్య బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామానికి చెందిన ఆంజనే యులు, నరసింహ, కురుమయ్య, బోజయ్య, వెంకటస్వాములు బాధిత కుటుంబాన్ని పరామ ర్శించి రూ.6వేలు ఆర్థికసాయం అందజేశారు.

ఉపాధ్యాయులకు సన్మానం



తాడూరు: మండలంలోని తుమ్మలసూర్ ప్రాథ మిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న సుజీవన్‌రెడ్డి, ప్రమోద్‌కుమార్‌లు నాగర్‌కర్నూల్‌కు బదిలీ అయ్యారు. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఎంఈఓ భాస్క ర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. అంకితభావంతో విధులు నిర్వర్తిస్తే గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్' జయప్రదం చేయండి

పాన్‌గల్: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సం ఘం ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబా ద్‌లోని ఐసీడీఎస్ కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘం మం డల నాయకులు శారద, అలివేల, మాధవి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.



పెంట్లవెల్లి పాత బస్టాండ్‌లో బాణాసంచా కాల్చుతున్న నాయకులు



వంగూరులో

రుణమాఫీ చారిత్రాత్మకం

• ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నాగర్‌కర్నూల్: సీఎం రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మకమని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. గురువారం మండ లంలోని తూడుకుర్తిలో రైతు వేదిక వద్ద సీఎం రేవం త్‌రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రస్తుతం రూ.లక్ష వరకు రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండలంలోని పాలెం రైతు వేదిక వద్ద రైతు రుణమాఫీ సంబురాల్లో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఏఓ నీతి, ఏఈ ఓలు, ఏడీఏ రమేష్‌బాబు, నాయకులు ఈర్ల శ్రీకాం త్, వెంకటస్వామి, అమృత్‌రెడ్డి, మిద్దె రాములు తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని ఇంద్రకల్ రైతువేదికలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పాలాభి షేకం చేశారు. రైతుల కళ్లల్లో ఆనందమే కాంగ్రెస్ ధ్యేయమని ఆయన అన్నారు. వీసీ సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. మాజీ జెడ్పీటీసీ రోహిణి, సింగిల్‌విండో అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ఏఓ సాయిరమేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలో నిర్వహించిన రైతు రుణమాఫీ సంబరాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరై స్థానిక పోచమ్మ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిం చారు. అంతకుముందు రైతువేదికలో సీఎం వీసీ సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీ ల్దార్ శ్రీకాంత్, ఏఓ సునీత, బ్యాంకు అధికారులు క్రాంతికుమార్, రవీందర్‌రావు, నాయకులు అనం తరెడ్డి, నర్సింహారెడ్డి, అనంతప్రతాప్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలోని బస్టాండ్‌లో మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్‌రావు, రైతులు సీఎం చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. అబ్దుల్‌ఖరీం, ఖానాపూర్ కురుమయ్య, బుడ్డయ్య, కొమ్ము దానయ్య, రాజు, పాల్గొన్నారు. 18కేఎల్‌పీ305 కోడేరులో

వంగూరు: రైతు రుణమాఫీ సంబరాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వంగూరు, కొండారెడ్డిప ల్లి గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. పీసీసీ సభ్యుడు కేవీఎస్ రెడ్డి, మండల అధ్యక్షుడు పండిత్ రావు, వర్కింగ్ ప్రసిడెంట్ రమేష్‌గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొ న్నారు. అనంతరం కొండారెడ్డిపల్లి గ్రామంలోని రైతువేదికలో నిర్వహించిన వీసీలో నాయకులు రైతులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ ఎదుట నాయకులు, రైతులు బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. రామన్‌గౌడ్, కోట్ల సురేందర్, ఎండీ కబీర్, శేషు, ఎర్రశ్రీనివాసులు, రవి, డా మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: మండలంలోని తిమ్మాయిపల్లి, జూపల్లి చారకొండ, తదితర గ్రామాల్లో నాయకులు, రైతులు సంబరాలు నిర్వహించారు. మండల కేం ద్రంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ స్టేషన్ నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు రైతులతో ర్యాలీగా నిర్వహించారు. మండలంలోని జూపల్లిలో రైతువేదికలో సీఎం వీసీ సమావేశంలో ఏఓ చిన్న హుస్సేన్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రప టానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయ కులు రైతులు తదితరులు ఉన్నారు.

మన్ననూర్: అమ్రాబాద్ మండలం వ్యాప్తంగా 1034 మంది రూ.లక్ష లోపు రుణమాఫీ అయినట్లు ఏఓ పేర్కొన్నారు. స్థానిక అంబేద్కర్ కూడలిలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణల చిత్రపటాలకు రైతులు పాలాభిషేకం చేశారు. తాహ సీల్దార్ సరిత, ఏఓ సందీప్, ప్రత్యేక అధికారి స్వామి, ఏఈఓలు సీతారాం, భార్గవి నాయకులు బుచ్చయ్య, రైతులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి రైతులు పాలాభిషేకం చేశారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు.

లింగాల: మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఎదుట సీఎం చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. రైతువేదికలో ముఖ్య మంత్రి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌కు వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులు రైతులు పాల్గొని రుణ మాఫీపై సీఎం ఇచ్చిన సందేశాన్ని విన్నారు. ఏఓ నాగార్జునరెడ్డి, ఎస్‌బీఐ ఎఫ్‌ఓ సాయికృష్ణ, ఏఈ ఓలు, రైతులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: పెద్దకార్పాముల వీసీలో మాజీ ఎం పీపీ సూర్యప్రతాప్‌గౌడ్ హాజరయ్యారు. మండలం లో 3987 మంది రైతులు రుణమాఫీ పొందార న్నారు. ఏఓ శిరీష, ఏఈఓలు జానకిరాం, తదిత రులు పాల్గొన్నారు.

బల్మూర్: మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చిత్రప టానికి పాలాభిషేకం చేశారు. అంతకుముందు రైతు లతో కలిసి నాయకులు ర్యాలీ నిర్వహించారు.



తూడుకుర్తిలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

మహిళా రైతుతో మాట్లాడిన సీఎం

కొల్లాపూర్ రూరల్: మండలంలోని రామాపురం గ్రామ రైతు వేదికలో రైతులతో కలిసి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ బాదా వత్ సంతోష్ అధికారులు రైతులు పాల్గొన్నారు. మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన రైతు వసంతపురం రాములమ్మతో ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లా డారు. రూ.60 వేలు రుణమాఫీ అయ్యిందని సీఎంకు ఆమె కృతజ్ఞతలు తెలపారు.



బల్మూర్‌లో



మన్ననూరులో..



అచ్చంపేట మండలం పులిజాల రైతువేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

మాట తప్పం మడమ తిప్పం

అచ్చంపేట రూరల్: సీఎం రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ చేసి మాట తప్పం మడమ తిప్పం పార్టీగా కాంగ్రెస్ నిలిచిందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం మండ లంలోని పులిజాల రైతువేదికలో రైతు రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా సీఎం రేవంత్‌రె డ్డితో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌కు రైతు లతో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో 17 వేల మంది రైతులకు రూ.96.98 కోట్ల రుణమాఫీ అయ్యింద న్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి కృష్ణయ్య, నాయకులు మాధవరెడ్డి, గోపాల్‌రెడ్డి, రామనాథం, కాశన్నయాదవ్, బ్యాంక్ అధికారు లు, వ్యవసాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం

తెలకపల్లి: రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ నిలబెట్టుకున్నామని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామో దర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దూరు రైతు వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి వీసీ సమావేశంలో రైతులతో కలిసి వీక్షించారు. మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండల ప్రత్యేకాధికారి రాములాల్, ఏడీఏ కనకరాజు, ఎంపీడీఓ కృష్ణయ్య, పెద్దూరు బరోడా బ్యాంకు మేనేజర్ మోహన్, సింగిల్‌విం డో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు సుమిత్ర, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, ఏఓ సందీప్‌కుమార్‌రెడ్డి, ఏఈఓలు రమేష్, రైతులు, పాల్గొన్నారు.



తెలకపల్లి మండలం పెద్దూరులో పాల్గొన్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి



కల్వకుర్తిలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కాంగ్రెస్‌తోనే రైతు సంక్షేమం..

కల్వకుర్తిరూరల్: కాంగ్రెస్‌తోనే రైతు సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లికల్ రైతువేదిక వద్ద వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని తిలకించారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రప టానికి పాలాభిషేకం చేశారు. ఏడీఏ కిరణ్, నాయకులు వ్యవసాయ జిల్లా అధికారి చంద్రశే ఖర్, బాలాజీసింగ్, అశోక్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట



లింగాలలో ర్యాలీగా వస్తున్న చిన్నారులు, అంగన్‌వాడీ టీచర్లు



కల్వకుర్తిలో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ పద్మావతి

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో గురువారం అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్య క్రమాన్ని నిర్వహించారు. పూర్వప్రాథమిక విద్యపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ పద్మావతి, నిర్మల, టీచర్లు అరుణ, మయూరి, నజీమున్నిసా, చిన్నారుల తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

లింగాల: మండలంలోని మగ్దుంపూర్‌లో అంగన్ వాడీ కేంద్రం టీచర్లు, విద్యార్థులు ర్యాలీ నిర్వహిం చారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి పిల్లల తల్లిదండ్రులను కోరారు. ఉపాధ్యాయుడు శివప్రసాద్, అంగన్‌వాడీ టీచర్ బాలీశ్వరమ్మ, ఆశ కార్యకర్త ప్రభావతమ్మ పాల్గొన్నారు.

ఉప్పునుంతల: అంగన్‌వాడీ కేంద్రం-3లో పిల్ల లను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించడంపై తల్లు లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీ డీఎస్ సూపర్‌వైజర్ బీపాషా బేగం, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, భార్గవి, సరస్వతి పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంతో పాటు, మంచాల కట్ట గ్రామాల్లో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ సుహాసిని పాల్గొన్నారు.

చారకొండ: మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వ ర్యంలో అవగాహన ర్యాలీలో సూపర్‌వైజర్ రోజా మాట్లాడుతూ చిన్నారులను అంగన్‌వాడీలో చేర్పిం చాలని కోరారు. అన్నపూర్ణ, ఉపాధ్యాయులు తది తరులు ఉన్నారు.

అమ్రాబాద్: మండల కేంద్రంలో అంగన్‌వాడి టీచర్లు, చిన్నారుల తల్లులకు ఏర్పాటు చేసిన సమా వేశానికి ఐసీడీఎస్ సీడీపీఓ దమయంతి హాజరై చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాల న్నారు. సూపర్‌వైజర్ సునీత, తదితరులు ఉన్నారు.

కోడేరు: మండలంలోని జనుంపల్లిలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్‌వాడీబాట కార్యక్ర మంలో భాగంగా గురువారం ర్యాలీ నిర్వహిం చారు. అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, రామేశ్వ రమ్మ, ఉమామహేశ్వరి, శ్యామలమ్మ పాల్గొన్నారు.

సోదరభావానికి ప్రతీక మొహర్రం



గౌరారంలో పీర్లను దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న



పీర్లను దర్శించుకుంటున్న మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్

తెలకపల్లి: సోదరభావానికి ప్రతీక మొహర్రం అని ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని గౌరారంలో ప్రజాకవి, వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న మొహర్రం వేడుకల్లో పాల్గొన్నారు. పీర్లకు దట్టీలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా నడిగడ్డ, కార్వంగ, రాకొండ, లక్నారం, ఆలేరు, చిన్నముద్దునూర్, అనంతసాగర్, బండపల్లి తది తర గ్రామాల్లో వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. బుధవారం రాత్రి పీర్లను నిమజ్జనం చేశారు. కళాకారులు వెంకట్‌రెడ్డి, సురేందర్, ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో పీర్లను ఊరేగించి బుధవారం అర్ధరాత్రి నిమజ్జనం చేశారు.

తాడూరు: మండల కేంద్రంలో గురువారం సాయంత్రం పీర్ల ఊరేగింపు, నిమజ్జనం భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. అంతకుముందు పీర్లను దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని వెనచర్లలో మొహర్రం పండుగ సందర్భంగా గురువారం మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ పీర్లకు దట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ వీధులలో పీర్లను ఊరేగించి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాధ, మాజీ ఎం పీటీసీ రవికుమార్, నాయకులు బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, కొండల్‌రావు, భాస్కర్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాముడు, సురేష్‌గౌడ్, శంకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

నాగర్‌కర్నూల్‌రూరల్: ముదిరాజులు క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్క రించాలని కోరుతూ గురువారం మత్స్య సహ కార సంఘం మండల కమిటీ అధ్యక్షుడు గూళ్ల హరికృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ముదిరాజుల అభి వృద్ధి కోసం మత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్‌కు ఎన్నికలు జరిపి పాలక మండలిని నియమిం చాలని కోరారు. కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయ కులు సలేశ్వరం, మత్స్య కార్మికసంఘం నాయకులు సహదేవుడు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటస్వామి, శేఖర్, చాపల స్వామి, సత్యం, యాదగిరి, చిట్టిబాబు, నాగనూల్ శంకర్, యాదయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కనీసం వేతనం ఇవ్వాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: ఆశావర్కర్లకు కనీసం వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతిప త్రాన్ని క్యాంపు కార్యాలయ అధికారి పరశురా ములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా రామయ్య మాట్లాడుతూ ఆశా వర్కర్లకు నెల వేతనం రూ.18వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు జయమ్మ, వరలక్ష్మి, మాణిక్యమ్మ, జయశ్రీ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

తాడూరు: మండలంలోని ఎంగంపల్లి గ్రామా నికి చెందిన మల్లేష్ నాలుగు రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి గురువారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించాడు. బాధిత కుటుంబానికి అం డగా ఉంటానని భరోసా ఇచ్చారు. మాజీ జెడ్పీటీసీ రోహిణి, కాంగ్రెస్ నాయకులు వల్లభ్ రెడ్డి, సంద మల్లయ్య, గోవర్ధన్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

ఎనిమిది మందికి రిమాండ్

లింగాల: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌర స్తాలో ఈ నెల 17న ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గురువారం ఎనిమిది మందిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపారు. ఘర్షణలో బాలకృష్ణకు తీవ్రగాయా లయ్యాయని పేర్కొన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వారిని అచ్చంపేట కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించారని ఎస్ఐ తెలిపారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు



కల్వకుర్తిరూరల్: ఉపాధిహామీలో పనిచేసే సిబ్బంది అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని డీఆర్‌డీఓ పీడీ చిన్న ఓబులేష్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉపాధిహామీ సామాజిక తనిఖీపై ప్రజావేదిక నిర్వహించారు. ఈ తనిఖీలో రూ.1.09 లక్షలు అవకతవలు జరిగినట్లు గుర్తించారు. పక్కదారి పట్టిన నిధులను రికవరి చేస్తామని సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుం టామన్నారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ జం గయ్య, ఎంపీడీఓలు వెంకటరాములు, ఆంజనే యులు, చంద్రశేఖర్, నర్సయ్య, అరవింద్‌రెడ్డి, రాజు, చందన తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ చేయాలి

కల్వకుర్తిరూరల్: ఉపాధిహామీ పథకంలో చోటు చేసుకున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని తర్నికల్, పంజుగూలకు చెందిన పలువురు డీఆర్‌డీఓ పీడీ చిన్న ఓబులేష్‌కు గురువారం వినతిపత్రం అం దజేశారు. 150 మంది కూలీ పనులు చేస్తే 120 మం దికి మాత్రమే డబ్బులు వచ్చాయని ఫిర్యాదు చేశారు. అవకతవకలపై ఫిర్యాదు చేస్తామని ఆయన పర్కొన్నారు.

ఘనంగా మడేలయ్య ఉత్సవాలు

కొల్లాపూర్: పట్టణంలోని రజక కాలనీలో గురు వారం మడేలయ్య ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో మడేలయ్య చిత్రపటాన్ని ఊరేగించారు. రజకులు కోలాట ప్రదర్శనలతో ఆక ట్టుకున్నారు. రజకసంఘం పట్టణ అధ్యక్షుడు తిప్ప రాజుల శ్రీనివాసులు, నర్సింహ్మా, సత్యనారాయణ, స్వాములు, వెంకటస్వామి, శివశంకర్, పరశురా ముడు, శేఖర్, జగదీశ్ పాల్గొన్నారు.



నోట్‌బుక్స్ వితరణ



దోమలపెంట: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి వి.రవితేజ జ్ఞాపకార్థం అతని మిత్ర బృందం గురువారం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పరీక్షప్యాడ్లు ఉపాధ్యాయులకు గొడుగులను అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మల్లికార్జున మాట్లాడుతూ దాతల సహ కారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. శ్రీను, పవన్, గిరి, శివాజీ, ఇస్మాయిల్, మల్లికార్జున, హెచ్ఎం నాగయ్య, ఉపాధ్యాయులు శంకర్, మల్లికాంభ, నీలిమ పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శికి సన్మానం

బల్మూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన కొత్త శ్రీధ ర్‌రావును గురువారం ఘనంగా సన్మానించారు. ఎన్నిక పట్ల పాఠశాల హెచ్ఎం నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

తండాలలో వైద్య శిబిరం

కొల్లాపూర్ రూరల్: మండలంలోని లచ్చనా యక్ తండా, రాంనాయక్ తండాలో పెంట్లవెల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జ్వర పీడితులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో డాక్టర్లు చంద్రశేఖర్, బాలకృష్ణ, సబ్‌యూనిట్ అధికారి రామ్మోహన్, దివాకర్, ప్రభాకర్, ఆశకార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

వెల్దండ: మండల ఎస్ఐగా కురుమూర్తి గురు వారం బాధ్యతలను స్వీకరించారు. కోడేరు మం డలం నుంచి బదిలీపై మండల కేంద్రానికి వచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్ఐ పేర్కొన్నారు.

అనారోగ్యంతో ఉద్యోగి మృతి

కొల్లాపూర్: పట్టణంలోని సింగిల్‌విండో సొసై టీలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కే. శ్రీనివాసరెడ్డి(56) బుధవారం రాత్రి అనారో గ్యంతో మృతి చెందారు. గురువారం స్థానిక నాయకులు, ఉద్యోగులు మృతదేహంపై పూల మాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుం బాన్ని పరామర్శించి ఓదార్చారు.